# I. ప్రజలకు త్రాగునీటి సరఫరా ఆవశ్యకత

త్రాగునీటి సరఫరా విషయంగా గ్రామపంచాయతీలు ప్రధాన పాత్ర వహిస్తాయి. త్రాగునీటి సరఫరా గ్రామపంచాయతీలు నిర్వర్తించవలసిన విధులలో తప్పనిసరిగా నిర్వర్తించవలసిన చట్టబద్ధమైన విధి.

ఈ క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత దశాబ్దకాలంగా జాతీయ త్రాగునీటి సరఫరా పథకం క్రింద ప్రతి గ్రామపంచాయతీలో, అన్ని ఆవాస గ్రామాలలో సురక్షిత త్రాగునీటిని తగినంత పరిమాణంలో ప్రతి ఇంటికి నిర్ణీత సమయానికి అందించేలా గ్రామీణ త్రాగునీటి పథకాలను రూపొందించి, ఏర్పాటు చేయడం జరిగింది. ఫలితమే గ్రామాలలో నెలకొల్పబడిన సింగిల్ విలేజ్ స్కీమ్‌లు, మల్టీ విలేజ్ స్కీమ్‌లు మరియు చేతిపంపులు. నూతన మార్గదర్శకాల మేరకు గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు "ఒక రోజుకు ఒక్కో వ్యక్తికి 55 లీటర్ల" పరిశుభ్రమైన త్రాగునీటిని గ్రామపంచాయతీలు అందించాలి. త్రాగునీటి సరఫరాలో గ్రామపంచాయతీలు క్రింద పేర్కొన్న రాజీలేని సూత్రాలను పాటించాలి. అవి ఏమంటే,

- ఒక్కో వ్యక్తికి ప్రతీ రోజుకు 55 లీటర్ల చొప్పున త్రాగునీటిని సరఫరా చేయాలి.
- మారుమూల గ్రామంలోని చిట్టచివరి గృహంలో నివసించే వ్యక్తులకు కూడా నీటి సరఫరా చేయాలి.
- సరఫరా చేసే నీరు "త్రాగునీటి నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి.
- త్రాగునీటి వనరులు దీర్ఘకాలం పాటు అందుబాటులో ఉంచేందుకు కావలసిన అన్ని చర్యలు చేపట్టాలి
- త్రాగునీటి సరఫరా పథకం సమర్ధవంతంగా నిర్వహించేందుకు కావలసినవన్నీ తీసుకోవాలి.

ఎందుకంటే, నీరు లేకపోతే ప్రజల, పశువుల జీవనోపాధి కోసం వలసలు వెళతారు. గ్రామం ఖాళీ అవుతుంది. ఈ పరిస్థితులలో గ్రామపంచాయతీ ఎవరిని పరిపాలించాలి. అందుకే గ్రామ పంచాయతీలు త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి. ఇక్కడ మనం కొన్ని వాస్తవాలను గురించి మాట్లాడుకుందాం.

- ఒకవేళ మనం రోజు నీటి సరఫరా చేయలేక వారానికి ఒకసారి నీటి సరఫరా చేసామనుకోండి ఆ గ్రామాల వారు ఆ నీటిని వారంకు సరిపడా నిల్వ చేసుకోవలసిన పరిస్థితి. ఇలాంటి పరిస్థితిలో నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు సంభవిస్తాయి. (మదనపల్లిలో ఇలానే జరిగింది)

- ఒక వేళ సరిపడా నీటిని మనం సరఫరా చేయకపోతే ప్రజలు వారి రోజువారి దినచర్యలు కూడా సరిగా చేసుకోలేని పరిస్థితి కలుగుతుంది. ఈ పరిస్థితిలో మనం ప్రజల ఆరోగ్యం కోసం పాటించమనే చేతులు శుభ్రం చేసుకోవడం, మరుగుదొడ్డి వాడడం వంటివి ఎలా సాధ్యం. ఫలితం పరోక్షంగా శిశు మరణాలు, మాతృ మరణాలు, పిల్లలు తక్కువ బరువుతో కలిగి ఉండడం మనం చూస్తూనే ఉన్నాము. అంతేకాదు ఈ కారణం గానే మనం ఇప్పటికి స్వచ్ఛ గ్రామాలను తయారు చేయలేకపోతున్నాం

త్రాగునీటి నాణ్యతను కాపాడడంలో మనం విఫలమౌతున్నాము. ఫలితం డయేరియా, ప్రజలు మనం సరఫరా చేసే త్రాగునీటిని త్రాగడానికి బయపడి త్రాగునీటిని కొనుక్కొని మరీ త్రాగుతున్నారు. ఎందుకంటే మనం నాణ్యమైన త్రాగునీటిని సరఫరా చేస్తున్నామనే నమ్మకాన్ని ప్రజలలో కలిగించలేక పోతున్నాం. ఈ రోజు లీటర్ త్రాగునీటి ధర బయట మార్కెట్‌లో 18 నుండి 20 రూపాయల వరకు ఉంది.

త్రాగునీటి అవసరాల కోసం మనం భూగర్భ జలాలను విపరీతంగా తోడేస్తున్నాం. ఆ స్థాయిలో మనం వాన నీటి సంరక్షణ చర్యలు తీసుకోవడం లేదు. ఫలితం, త్రాగునీటి లభ్యత విషయం భవిష్యత్తులో ప్రశ్నార్ధకం అవుతుంది. సాంకేతిక అంచనాల ప్రకారం నిపుణులు చెప్పేదేమంటే, రాబోయే సమీప సంవత్సరాలలో త్రాగునీటికై యుద్ధాలు

సంభవిస్తాయి అన్నది అక్షర సత్యం. మన పిల్లలు, మన ప్రజల భవిష్యత్తు ఏమిటి.

ఇలా ఎన్నో ఎన్నెన్నో అందుకే మనం త్రాగునీటి సరఫరా పథకాల విషయంగా ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

అసలు ప్రతి వ్యక్తి రోజుకు 55 లీటర్ల నీరు ఏయే అవసరాల కోసం సరఫరా చేయాలి.

| | |
|---|---|
| 1. త్రాగునీటికి | 5 లీ॥ |
| 2. వంటకు | 3 లీ॥ |
| 3. పాత్రలు వగైరా శుభ్రపరచుకోవడానికి | 10 లీ॥ ఈ నీటిని వ్యర్థంగా పోనివ్వకుండా పెరట్లోని |
| 4. స్నానానికి | 15 లీ॥ మొక్కలకు మళ్ళించవచ్చు |
| 5. మరుగుదొడ్లకు | 10 లీ॥ |
| 6. బట్టలు ఉతకడం | 12 లీ॥ ఈ నీటిని వ్యర్థంగా పోనివ్వకుండా మరుగుదొడ్డిని శుభ్రపరచుకోవడానికి వాడుకోవచ్చు. |
| వెరశి మొత్తం | 55 లీ॥ |

## II. <u>గ్రామపంచాయతీ త్రాగునీటి సరఫరా పథకంలోని వివిధ భాగాలు</u>

| | | |
|---|---|---|
| 1. సింగిల్ విలేజ్ స్కీము (పి.డబ్ల్యు.ఎస్. స్కీము) | - | గ్రామం అంతటా లేదా గ్రామంలో కొంతబాగం మేర విస్తరించబడి వుండేది. ఈ పథకాల నిర్వహణ పూర్తి బాధ్యత గ్రామపంచాయతీదే. |
| 2. సి.పి.డబ్ల్యూ.ఎస్. స్కీము | - | 2 లేదా అంతకంటే ఎక్కువ గ్రామాలకు నీటి సరఫరా చేయు పథకం. వీటి నిర్వహణ బాధ్యత పూర్తిగా జిల్లా ప్రజాపరిషత్‌లు నిర్వహిస్తాయి. |
| 3. చేతిపంపులు | - | పై రెండు పథకాలు అమలులో లేని గ్రామాలలో త్రాగునీటి సరఫరాను చేతిపంపుల ద్వారా నిర్వహిస్తారు. వీటి నిర్వహణ బాధ్యత పూర్తిగా మండల ప్రజాపరిషత్‌లు నిర్వహిస్తాయి. |


### గ్రామంలోని స్కీము యొక్క నిర్మాణము మరియు వివిధ భాగాలు

**ఉపరితల నీటివనరు ఆధారంగా పనిచేసే పథకం**


1. ఆధార నీటివనరు
2. పంప్‌హౌస్
3. స్లో సాండ్ ఫిల్టర్ బెడ్స్
4. సంప్
5. సక్షన్ పైపులు
6. మోటారు
7. ఓ.హెచ్.ఎస్.ఆర్
8. డెలివరీ పైపు
9. గేటు వాల్వ్
10. డిస్ట్రిబ్యూషన్ పైపు
11. స్కవర్ వాల్వ్

**భూగర్భ జల వనరు ఆధారంగా పనిచేసే పథకం**


1. గొట్టపు బావి
2. సక్షన్ పైపులు
3. సబ్ మెర్సిబుల్ మోటార్
4. ఓ.హెచ్.ఎస్.ఆర్
5. డెలివరీ పైపు
6. గేటు వాల్వ్
7. డిస్ట్రిబ్యూషన్ పైపు
8. స్కవర్ వాల్వ్


STATIC PRESSURE HEAD
MINIMUM DRAFT
MAX DRAFT
INTAKE pumps
pump House
TOWN
SOURCE OF WATER
CLEARWATER RESERVOIR
Hf : LOSS OF HEAD DUE TO FRICTION
He : EFFECTIVE PRESSURE HEAD




SERVICE RESERVOIR
STATIC WATER HEAD
MAXIMUM DRAFT
MINIMUM DRAFT
INTAKE pump
pump House
TOWN
SOURCE OF WATER
CLEAR WATER RESERVOIR




WATER LEVEL
LOSS OF HEAD
FINE SAND
FILTERED OUTLET
UNDER DRAIN



## III. గ్రామపంచాయతీలో త్రాగునీటి సదుపాయాల స్థితిగతులపై విశ్లేషణ
## (Situatioin Analysis)

ప్రతీ గ్రామపంచాయతీ తన గ్రామ పంచాయతీలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి ఏమేమీ మౌలిక సదుపాయాలు ఉన్నాయి, ఎంకా ఏమే సదుపాయాలు అవసరం అన్నది గుర్తించాలి. అందుకు క్రింది అంశాలపై ప్రతి గ్రామ పంచాయతీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి VWSC కమిటీ కలిసి పనిచేయాలి.

| వ. సంఖ్య | ఉండవలసిన మౌలిక సౌకర్యం / సదుపాయం | ప్రస్తుతం ఉన్న స్థితి | తదుపరి 3 సంవత్సరాల లక్ష్యం | ఈ సంవత్సరంకై కార్యచరణ ప్రణాళిక | మిగిలినది |
|---|---|---|---|---|---|
| 1. | OHSR<br>• పెయింటింగ్<br>• నిచ్చెన<br>• పొదలు / ముళ్ళ పొదలు<br>• తొలగింపు<br>• నేల సరిచేయడం (Site leveling)<br>• ఫెన్సింగ్ (కంచె) | | | | |
| 2. | a) ఇంటింటికి కుళాయిలు | | | | |
| | b) ఇంటింటికి కుళాయిల నిమిత్తం అవసరమైన పైప్ లైన్ విస్తరణ మీటర్లలో | | | | |
| 3. | వీధి కుళాయిలకు ప్లాట్ ఫాం మరియు ఇంకుడు గుంతలు | | | | |
| 4. | ఇంటి కుళాయిలకు స్టాండ్ పోస్ట్, ప్లాట్ ఫాం మరియు ఇంకుడు గుంతలు | | | | |
| 5. | చేతి పంపులు / బోర్ వెల్స్ వద్ద ప్లాట్ ఫాం మరియు ఇంకుడు గుంతలు | | | | |
| 6. | కచ్చా కాలువలు (డ్రైన్‌లు) | | | | |
| 7. | రీచార్జ్ స్ట్రక్చర్స్<br>1) వర్షపు నీటి నిల్వ గుంటలు<br>2) ఫారం పాండ్‌లు<br>3) చెరువలలో పూడికతీత<br>4) చెరువు కట్ట బలోపేతం<br>5) చెక్ డాం లు<br>6) లీడ్ ఛానల్స్ మళ్ళింపు | | | | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | 7) ప్రభుత్వ భవనాల పై కప్పు నుండి జారే వర్షపు నీటికై ఇంకుడు గుంతలు<br>8) కమ్యూనిటీ భవనాల పై కప్పు నుండి జారే వర్షపు నీటికై ఇంకుడు గుంతలు<br>9) ఇతరాలు | | | | |

గమనిక :

1. ఇంటి కుళాయిలకు ఇంకుడు గుంతల నిర్మాణానికి స్థలం లేకుంటే 2 లేదా అంతకాన్ని ఎక్కువ కుటుంబాలకు కలిపి ఇంకుడు గుంతలు నిర్మించాలి. ఈ విషయంగా లీడ్ కాలువ నిర్మాణం అవసరమౌతుంది.
2. BC soil / Rock sheet ప్రాంతాలలో ఇంకుడు గుంతలు నిర్మాణం సాంకేతికంగా సరిఅయినది కాదు. అట్టి ప్రాంతాల ప్రజా ప్రతినిదులు, అధికారులు ఇంకుడు గుంతలకు బదులుగా కచ్చా కాలువల త్రవ్వకానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి.

## IV. త్రాగునీటి నాణ్యత పరిరక్షణ

నీటి వనరు నుండి నీరు చేరే చివరి పాయింట్ (సోర్స్ టు మౌత్) వరకు ఎక్కడైనా త్రాగునీరు కలుషితమయ్యే ప్రమాదం ఉంది. కలుషితమైన నీరు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. కనుక త్రాగునీటి నాణ్యతను పరిరక్షించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ సందర్భంగా రెండు రకాల నీటి కలుషితాలను గురించి తెలుసుకుందాము.

- ఒకటి రసాయనిక కలుషితం
- రెండు బాక్టీరియా కలుషితం

రసాయనిక కలుషితానికి ముఖ్య కారణాలు ఏమంటే :

- భూగర్భ జలాలను ఇబ్బడిముబ్బడిగా తోడివేయడం
- వ్యవసాయరంగంలో రసాయనిక ఎరువులను మోతాదుకు మించి వాడడం

పారిశ్రామిక వ్యర్థాలను/వ్యర్థ జలాలను నీటి వనరులలోనికి వదలడం ముఖ్యమైనవి కాగా ఇంకా అనేక కారణాలు ఉన్నాయి. మరో ముఖ్యమైన కలుషితం బాక్టీరియా. ఈ కలుషితానికి ముఖ్య కారణాలు తాగునీటి వనరులు / తాగునీటిలో మానవ మలమూత్రాదులు కలవడంతో పాటు కుళ్ళిన చెత్తాచెదారం కలవడం.

అందుకే త్రాగునీటిలో నాణ్యత పరిక్షించేందుకు 9 రకాల టెస్ట్‌లు చేయాలి. ఉదా : పి.హెచ్ వాల్యూ, ఫ్లోరైడ్, ఇనుము, నైట్రేట్, అల్యూమినియం మొదలగునవి. ఇవి ఉండవలసిన మోతాదుకు అనుగుణంగా ఉన్నాయా లేక ఎక్కువ తక్కువలు ఉన్నాయా అనేది ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. ఎక్కువ మోతాదులో ఖనిజ లవణాలు ఉన్న సందర్భంలో ఆయా లవణాల మోతాదును తగ్గించేందుకు అవసరమైన సాంప్రదాయక చర్యలు చేపట్టడంతో పాటు సబ్ డివిజినల్/ డివిజినల్ స్థాయిలో గల నీటి నాణ్యత పరిశీలన ప్రయోగశాలల సహకారం మరియు ఇంజనీరింగ్ అధికారి, నీటి సరఫరా విభాగం వారి సహాయ సహకారాలను తీసుకోవాలి. బాగా ఎక్కువగా ఖనిజ లవణాల మోతాదు ఉన్న సందర్భాలలో ఆ నీటిని గ్రామప్రజలు ఎవరూ త్రాగకుండా తగిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రత్యామ్నాయ మార్గాలను కూడా చూసుకోవాలి.

మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా త్రాగునీటి సరఫరాలో క్రింది సమస్యలు ఉన్నాయి. అవి

- గుంటూరు జిల్లాలోని వినుకొండ, నరసరావుపేటలలో, అనంతపూర్ జిల్లాలోని కదిరి, హిందూపూర్‌లలో ప్రకాశం జిల్లాలోని దర్శి, పొదిలి, మర్కాపూర్లలో, కృష్ణాజిల్లాలోని నందిగామలలో ఫ్లోరైడ్ అత్యధికంగా ఉంది.
- తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, శ్రీకాకుళం జిల్లాలో నైట్రేట్ అత్యధికంగా ఉంది.
- చిత్తూరు, నెల్లూరు, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలలో బ్రాకిష్ వాటర్ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి.

<u>**నీటిలోని కలుషితాలను తగ్గించే పద్ధతులు**</u>

1. బురదనీరు – గుడ్డతో వడపోయడం లేదా ఇసుకతో వడకట్టడం లేదా ఫిల్టర్‌లు వాడడం చేయవచ్చు.
2. వాసన గల నీరు – వాయు ప్రసరణం లేదా కార్బన్ ఫిల్టరేషన్ లేదా కాచి చల్లార్చి త్రాగడం ద్వారా వాసనను నిర్మూలించవచ్చు.
3. రంగు గల నీరు – కార్బన్ ఫిల్టరేషన్ లేదా ఇసుక ఫిల్టరేషన్ శ్రేయస్కరం
4. బాక్టీరియా కలిగిన నీరు – కాచి చల్లార్చిన నీటిని త్రాగడం లేదా క్లోరినేషన్ (బ్లీచింగ్ పౌడర్ కలపడం) లేదా అతినీలలోహిత కిరణాల ప్రసరణ చేయాలి.
5. ఫ్లోరైడ్ టెక్నిక్ – అల్యూమినియం సాంకేతికత ద్వారా ఉత్తేజితం చేయడం ఇవి గృహస్థాయిలో పాటించడం కష్టం.
6. ఐరన్ (ఇనుము) – ఆక్సీకరణ పద్ధతి
7. కాఠిన్యం – కాచి, చల్లార్చి త్రాగడం లేదా తేర్చడం లేదా వడగట్టడం
8. ఆర్సెనిక్ – రసాయనిక అవక్షేపణం లేదా అధిశోషణము లేదా సౌర ప్రక్రియ ఇవి గృహస్థాయిలో చేయడం కష్టం.

**అసలు నీరు అపరిశుభ్రంగా మారుతుంది. అందుకు ప్రధాన కారణాలు ఏమిటి?**

నీటి వనరు నుండి సప్లై పాయింట్ వరకు ఎక్కడైనా త్రాగునీటి అపరిశుభ్రత సంభవించవచ్చును.

1. త్రాగునీటి ఆధార వనరు (ఉదా : బోరు పాయింట్, చెరువు, కాలువ, నది మొదలగునవి) వద్ద పరిసరాల అపరిశుభ్రత
2. త్రాగునీటి సరఫరా పథకం – నిర్వహణ లోపం
3. సాంకేతిక ప్రమాణాలు పాటించకపోవడం
4. సిబ్బందిపై అజమాయిషీ లోపించడం
5. పైపులైన్ లీకేజీలు, పగిలిపోవడం
6. వాల్వ్ పిట్‌లలో నీళ్ళు నిండి నిల్వ ఉండడం
7. క్లోరినేషన్ సక్రమంగా చేయకపోవడం
8. కుళాయిలకు కార్కులు లేకపోవడం, పిట్ ట్యాప్‌లు ఉండడం
9. మురుగునీటి వ్యవస్థ ప్రక్క నుంచి త్రాగునీటి సరఫరా పైపులైను వెళ్ళడం
10. ఇనుప పైపు లైన్లు తుప్పు పట్టడం

11. నీటిని వదిలే నిల్వ చేసే వారి వ్యక్తిగత పరిశుభ్రత లోపించడం
12. వరదలు, తుఫానులు వంటి బీభత్సాలు సంభవించటం
13. నిల్వ చేసుకొనే విధానం సరిగా లేకపోవడం
14. నీటిని గ్రహించే పద్ధతి సరిగా లేకపోవడం (గ్లాసు, చేయి ముంచడం వంటివి)
15. చేతుల పరిశుభ్రత లోపించడం

## త్రాగునీటి నాణ్యత పరిరక్షణకు గ్రామపంచాయతీ చేపట్టవలసిన చర్యలు

త్రాగునీటి నాణ్యత పరిరక్షణకు గాను ప్రతి గ్రామపంచాయతీ తన గ్రామాలలోని త్రాగునీటి సరఫరా పథకాలను రోజువారీ పరిశీలించాలి. ఈ పరిశీలనలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, VWSC సభ్యులతో కూడిన టీం క్రింది పనులు చేయాలి.

1. ట్యాంక్‌ల తనిఖీ, పంప్‌లు, వాల్వ్ ఛాంబర్‌లు, నీటియొక్క ఫోర్స్ పరిశీలన
2. క్లోరినేషన్ జరుగుతున్న విధానం, క్లోరోస్కోప్ ద్వారా క్లోరిన్ మోతాదు పరిశీలన (కనీసం సమీపం, పంపిణీ వ్యవస్థ మధ్య స్థానం, చివరి స్థానంలో
3. లాగ్‌బుక్ నమోదు సమాచారాన్ని డబ్ల్యు.ఎ.ఎమ్.ఎస్‌లో నమోదు/ అప్‌లోడ్
4. వీధి కుళాయిలు, చేతి పంప్‌లు, బోరు బావుల వద్ద నీటి నిల్వలు లేకుండా చర్యలు
5. లీకేజీలు గుర్తించడం, రిపోర్ట్ చేయడం, మరమ్మత్తులు చేయించడం
6. డ్రైనేజీలలో సిల్ట్ పేరుకుందేమో చూడడం, తొలగించడం

పై అన్ని సందర్భాలలోనూ టీం సభ్యులు గుర్తించిన ప్రతి అంశాన్ని పై అధికారులకు రిపోర్టు చేయడంతో పాటు వాటి పరిష్కారానికి వెంటనే తగిన చర్యలు చేపట్టాలి.

## అంతేకాక ప్రతి గ్రామ పంచాయతీ క్రింది చర్యల ద్వారా త్రాగునీటి కలుషితాలను గుర్తించాలి.

ఈ విషయంగా కనీసం 6 మాసాలకు ఒకసారి తప్పకుండా త్రాగునీటి వనరుల నాణ్యతను పరీక్షించాలి. అందుకుగాను

1. ఫీల్డ్ టెస్ట్ కిట్‌ల వినియోగం

2. సబ్ డివిజినల్ / డివిజినల్ స్థాయి త్రాగునీటి నాణ్యతా పరిశీలనా ప్రయోగ శాలలను సమర్ధవంతంగా వినియోగించుకోవడం చేయాలి.

## క్లోరినేషన్‌కై గ్రామపంచాయతీలు పాటించవలసిన కొన్ని మెళకువలు :

1. క్లోరినేషన్‌కు సాధారణంగా బ్లీచింగ్ పౌడర్ ఉపయోగిస్తారు. ఐ.ఎస్.ఐ మార్క్ కలిగి నూతనంగా తయారుచేయబడిన బ్లీచింగ్ పౌడర్‌ను మాత్రమే కొనుగోలు చేయాలి. బ్లీచింగ్ పౌడరును వీలైనంత వరకు చిన్న చిన్న ప్యాకెట్లలో కొనుగోలు చేయాలి. బ్లీచింగ్ పౌడరుకు గాలి, సూర్యరశ్మి తగలితే బ్లీచింగ్ పౌడరు శక్తిని కోల్పోతుంది. కనుక ఒకసారి తెరచిన బ్లీచింగ్ పౌడర్ ప్యాక్‌ను ఉపయోగించిన అనంతరం తప్పనిసరిగా గట్టిగా బిగించి గాలి చొరబడని ఎయిర్‌టైట్ కంటైనర్‌లో ఉంచాలి.

2. ట్యాంకు నింపిన ప్రతీసారి క్లోరినేషన్ విధిగా చేయాలి.ప్రతీ 1000 లీ॥ నీటికి కనిష్టంగా 2.5 గ్రా॥ నుండి గరిష్టంగా 4 గ్రా॥ వరకు కలుపవచ్చు. అంటే సగటున ప్రతీ 1000 లీ॥ నీటికి 3 గ్రా॥ బ్లీచింగ్‌పౌడర్ కలిపితే సరిపోతుంది. ఉదాహరణకు 20,000 లీ॥ పరిమాణం గల ట్యాంకు నందు 60 గ్రా॥ బ్లీచింగ్‌పౌడర్ కలిపితే చాలు.

3. క్లోరినేషన్ చేసేటప్పుడు బ్లీచింగ్‌పౌడర్‌ను నేరుగా నీటిలో కలుపరాదు. తగిన మోతాదు బ్లీచింగ్‌పౌడర్‌ను ఒక బకెట్‌లోనికి తీసుకొని ఒక లీటరు నీటిలో గడ్డలు లేకుండా ఒక చెక్క గరిటెతో గాని, కర్రతో గాని కలిపి 1 లేదా 2 నిముషములు ఆ ద్రావణాన్ని కదల్చకుండా ఉంచాలి. ఆ తరువాత పైన తేరిన ద్రావణాన్ని ట్యాంకు నీటిలో కలపాలి. అడుగున పేర్కొన్న మడ్డిని పారవేయాలి.

4. క్లోరిన్ ద్రావణాన్ని ట్యాంకులో కలిపిన తరువాత వెంటనే నీటిని వదలకూడదు. నీటిలో ఉన్న బ్యాక్టీరియా చనిపోవడానికి కనీసం 40 ని॥ నుండి 1 1/2 గం॥ సమయం పడుతుంది. కనుక వెంటనే నీటిని వదలినట్లయితే క్లోరినేషన్ చేసినప్పటికి బ్యాక్టీరియా నశించదు.

5. ప్రతీరోజూ క్లోరినేషన్ చేసిన తరువాత త్రాగునీటిలో క్లోరిన్ పరిమాణాన్ని ఓ.హెచ్.ఎస్.ఆర్ వద్ద, పంపిణీ వ్యవస్థ మధ్యలో మరియు టైల్ ఎండ్ వద్ద క్లోరోస్కోప్‌ను ఉపయోగించి పరీక్షించి రీడింగ్ నోట్ చేయవలెను. సదరు రీడింగ్ ఓ.హెచ్.ఎస్.ఆర్ వద్ద 1.5 పి.పి.ఎమ్, మధ్యలో 1.5-1.0 పి.పి.ఎమ్ మరియు చివర 0.5-0.2 పి.పి.ఎమ్ ఉండవలెను. అట్లు లేనిచో తదనుగుణంగా తిరిగి క్లోరినేషన్‌ను చేయవలెను (ప్రొఫార్మా -5).

6. క్లోరినేషన్‌కు సంబంధించిన లాగ్‌బుక్‌ను సక్రమంగా నిర్వహించవలెను.

## ఓ.హెచ్.ఎస్.ఆర్. పరిశుభ్రత

1. అపరిశుభ్రత గమనించిన ప్రతీ సందర్భంలోనూ, కనీసం నెలకు ఒకసారి నిర్దేశిత విధానంలో ట్యాంకును శుభ్రపరచవలెను.
2. ట్యాంకు శుభ్రపరచిన తేదీని తప్పనిసరిగా నోటీసు బోర్డు నందు వ్రాయవలెను.
3. ఓ.హెచ్.ఎస్.ఆర్ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించవలెను.
4. ఓ.హెచ్.ఎస్.ఆర్ మ్యాన్ హోల్‌పైన మరియు గేట్‌వాల్వ్‌ల పిట్‌ల పైన మూతలు తప్పనిసరిగా ఉండేటట్లు చూడవలెను.

గ్రామపంచాయతీలో త్రాగునీటి నాణ్యత ఆరోగ్యంపై చూపే ప్రభావం ఏ మేరకు ఉందో క్రింది ఎక్సర్‌సైజ్ ద్వారా తెలుసుకుందాం.

| వ. సంఖ్య | అనారోగ్యపు అంశం / వివరాలు | ఎంతమంది | ఆర్థికవ్యయం నష్టం ఎంత ఉజ్జాయింపుగా రూపాయలలో | మిగిలినది |
|---|---|---|---|---|
| 1. | డయేరియా (అతిసారం) | | | |
| 2. | పచ్చకామెర్లు (హెపటైటిస్ B తో సహా) | | | |
| 3. | జ్వరాలు (సాధారణ జ్వరాలతో సహా) | | | |
| 4. | శిశు మరణాలు | | | |
| 5. | మాతృ మరణాలు | | | |
| 6. | తక్కువ బరువు గల పిల్లలు | | | |

గమనిక :

1. ఈ విశ్లేషణ చేసేటప్పుడు మీ మీ గ్రామ పంచాయతీలలోని ANM, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు సాయంతో సరైన సమాచారం సేకరించాలి.
2. తల్లి గర్భంలో చనిపోయిన లేదా పుట్టిన వెంటనే చనిపోయిన లేదా సంవత్సరం లోపు చనిపోయిన మరియు 5 సంవత్సరాలలోపు చనిపోయినా శిశు మరణాలు గానే భావించాలి.
3. తక్కువ బరువు గల పిల్లలు అంటే వారి వయసుకు, పొడవుకు ఉండవలసిన బరువు లేని వారు అని అర్థం.
3. ఆర్థిక వ్యయం / నష్టం అంచనా వేసేటప్పుడు, హాస్పిటల్ ఖర్చు, మందుల ఖర్చు, ఎన్ని రోజులు కూలి నష్టం జరిగింది ఎంత నష్టం జరిగింది, తదితరాల ఆధారంగా లెక్కించాలి.

ఈ విధంగా మన గ్రామ పంచాయతీలలో పరిశుభ్రమైన త్రాగునీటి అవసరాన్ని మనం గుర్తించాలి. తదనుగుణంగా అనారోగ్య సమస్యలను తరిమికొట్టేందుకు వీలుగా త్రాగునీటి నాణ్యతను పరిరక్షించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి.

## V. త్రాగు నీటి సరఫరా పధకం – ఓ & ఎం

త్రాగునీటి సరఫరా పధకాల అమలు మరియు నిర్వహణకు గాను కొన్ని కార్యకలాపాలు నిర్వహించవలసి ఉంటుంది. ఈ విషయంగా జమ ఖర్చులు తప్పనిసరి. సాధారణంగా ప్రధానమైన జమా ఖర్చులు ఇలా ఉంటాయని మనకు తెలిసిందే.

| వ.నెం. | ఆదాయ మార్గాలు | వ. సంఖ్య | వ్యయ వివరాలు |
|---|---|---|---|
| 1. | ఉపాధి హామీ పధకం నిధులు | 1 | సిబ్బంది జీతభత్యాలు |
| 2. | గ్రామపంచాయతీ ప్రత్యేక పనుల నిమిత్తం ప్రజలనుండి వసూలు చేసిన నిధులు<br>• త్రాగునీటి వినియోగ రుసుం (హౌస్ టాక్స్ పై water cess 20% వరకు)<br>• పబ్లిక్ మరియు ప్రైవేటు కుళాయి రుసుం<br>• పబ్లిక్ డొనేషన్లు / విరాళాలు | 2 | స్పేర్ పార్ట్స్ కొనుగోలు |
| | | 3 | ప్లంబర్, మెకానిక్ చార్జీలు |
| | | 4 | బ్లీచింగ్, ఇతర రసాయనాల కొనుగోలు మోటార్, ఇతర మరమ్మత్తులు |
| | | 5 | పైప్ లైన్ ఎక్స్టెన్షన్ |
| | | 6 | నీటి సంరక్షణ నిర్మాణాలు |
| | | 7 | స్టాండ్ పోస్ట్స్, ప్లాట్ ఫాం మరియు ఇంకుడు గుంతలు |
| | | 8 | OHSR క్లీనింగ్, పెయింటింగ్, మొ // నీటి రవాణా చార్జీలు |
| 3. | 14వ ఆర్థిక సంఘం నిధులు | 9 | లూబ్రికేంట్స్ |
| 4. | గ్రామపంచాయతీ సాధారన నిధుల నుండి కేటాయించవలసిన నిధులు (త్రాగునీటికి 15%) | 10 | ఇతరాలు |

త్రాగునీటి సరఫరా పథకం అమలు చేయునపుడు షెడ్యూలు ప్రకారం నిర్వర్తించవలసిన పనులను నిర్వహించనట్లయితే ఎక్కువ నిర్వహణా వ్యయం అయ్యే అవకాశం వుంది. కాబట్టి మోటార్ల విషయంలో సంబంధిత అధికారులు లేదా కంపెనీ వారు సూచించిన మేరకు ఎప్పటికప్పుడు విడిభాగాలను శుభ్రం చేయించడం మరియు కాలపరిమితి పూర్తి అయిన సందర్భాలలో క్రొత్త విడిభాగాలతో మార్చడం అనే నియమాలను ఖచ్చితంగా పాటించాలి. సాధారణంగా ఈ దిగువ తెలిపిన కారణాల వల్ల త్రాగునీటి సరఫరా పథకాల అమలుకు ఎక్కువ నిర్వహణ వ్యయం అవుతూ ఉంటుంది.

1. కరెంటు కొరత మరియు ఓల్టేజ్ హెచ్చు తగ్గులు
2. పైపు లైన్ల లీకేజీలను సకాలంలో అరికట్టకపోవడం
3. నీటిమట్టం తరుగుదల
4. నాసిరకపు కెపాసిటర్లు
5. ఇంపెల్లర్‌లో రాళ్లు అడ్డుపడటం
6. ఫేజ్ కన్వర్టర్ల వాడకం
7. డ్రై రన్ ప్రివెంటర్లను బిగించకపోవడం
8. నాణ్యమైన కేబుళ్ళను వాడకపోవడం
9. లూజ్ వైరింగ్ చేయడం

ప్రతీ గ్రామపంచాయతీ తన పరిధిలోని గ్రామప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన త్రాగునీటి సరఫరా చేయుటకు అవసరమైన సిబ్బందిని జనాభాప్రాతిపదిక ఆధారంగా నియమించుకొనవలెను. ఉదా॥ 3 వేల జనాభా ఉన్న గ్రామానికి ఒక పూర్తి కాలపు పంపు ఆపరేటర్/ట్యాంక్ వాచర్ / టర్న్ కాక్/బోర్ మెకానిక్‌ను నియమించుకొనవచ్చును. సదరు సిబ్బందికి చెల్లించే జీతభత్యములు నిధుల సౌలభ్యమును బట్టి కనీసం రూ.5,000/-లకు తక్కువ కాకుండా చెల్లించవచ్చును. త్రాగునీటి నీటిసరఫరాకై సేవలందించు వ్యక్తికి స్కీముకు సంబంధించిన అంశములపై అనగా మోటారు, కరెంటు, లీకేజీలు, క్లోరినేషన్, నాణ్యత పరీక్షలపై కనీస అవగాహన ఉండవలెను. పూర్వకాలం నుండి పనిచేయుచున్న వ్యక్తులకు అవసరమైనచో సంబంధిత అంశములపై గ్రామపంచాయతీ కార్యదర్శి శిక్షణ ఇవ్వవలెను.

త్రాగునీటి సరఫరా పథకం నిర్వహణకై గ్రామపంచాయతీయే ఆర్థిక వనరులను సమకూర్చుకొనవలసి వుంటుంది. గ్రామపంచాయతీ ప్రవైటు/పబ్లిక్ కుళాయిలపై విధించే ఫీజులు, యూజర్ చార్జీలు మరియు క్రొత్త కనెక్షన్ల మంజూరుకై సేకరించు డిపాజిట్లు ప్రధాన వనరు కాగా గ్రామపంచాయతీ స్వంత నిధుల నుండి 15% మరియు 13, 14వ ఆర్థిక సంఘం విడుదల చేసిన నిధులు, జాతీయ ఉపాధి హామీ పథకమును వినియోగించి త్రాగునీటి సరఫరా పథకాల ద్వారా గ్రామప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన త్రాగునీటిని అందించాలి.

అయితే గ్రామపంచాయతీ విధించి వసూలు చేసే ఫీజు ప్రవైటు టాప్ ఒక్కంటికి నెలకు రూ. 50/-లు, పబ్లిక్ టాప్ ఒక్కంటికి నెలకు రూ.10/-లు కనీస రుసుము అయి వుండాలి. ఫీజులను సక్రమంగా సకాలంలో చెల్లించినట్లయితే ప్రజలకు వారి అవసరాలకు అనుగుణంగా సేవలు అందించేందుకు వీలు కలుగుతుందని ప్రజలలో అవగాహన కల్పించాలి. ఇందుకు విరుద్ధంగా ప్రవర్తించే వారెవరిపైనైనా గ్రామపంచాయతీ తయారు చేసుకొన్న నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి. ప్రజాప్రతినిధులు కూడా ఇందుకు విరుద్ధంగా ప్రవర్తించిన యెడల వారిని పదవి నుండి తొలగించు అధికారం జిల్లా కలెక్టరు వారికి కలదు.

## VI. త్రాగునీరు మరియు పారిశుధ్య కమిటీ ఏర్పాటు

ప్రతీ గ్రామపంచాయతీ నందు త్రాగునీరు మరియు పారిశుధ్య అంశాలను మెరుగుపరచడంలో గ్రామ పంచాయతీకి సహాయ సహకారాలను అందించేందుకు త్రాగునీరు మరియు పారిశుధ్య కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ మరింత సమర్ధవంతంగా పనిచేసేందుకు గ్రామపంచాయతీ క్రింది విషయాలపై దృష్టి సారించాలి.

- కమిటీలో సభ్యులుగా కొనసాగేందుకు ఆసక్తి చూపించని వారిని ప్రాంతీయంగా నివాసం లేనివారిని కమిటీ నుంచి తొలగించి, వారి స్థానంలో సరైన వ్యక్తులను నియమించుకోవాలి.
- ఈ కమిటీలో స్కీం అమలులో ఉన్న అన్ని ఆవాస/గ్రామాల ప్రతినిధులు ప్రాతినిధ్యం వహించేలా చర్యలు చేపట్టాలి.
- ఆసక్తి కలిగి, సభ్యులు కాని వారిని గుర్తించి, వారు గ్రామీణ త్రాగునీటి సరఫరా పథకాల అమలులో చురుకైన పాత్ర వహించగలరు అని భావిస్తే అట్టి వారిని కమిటీ సభ్యులుగా కొత్తగా చేర్చుకోవచ్చు.
- ఐతే కమిటీలో సభ్యుల సంఖ్య 12 మందికి మించకూడదు.
- కమిటీలో స్త్రీలకు మరియు బలహీన వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి.

## VII. త్రాగునీటి వనరుల స్థిరీకరణ (sustainability) కై చర్యలు

గ్రామపంచాయతీ త్రాగునీటి సరఫరా సాఫీగా చేయాలంటే నీటి వనరుల లభ్యత ముఖ్యం. ఇప్పటికే మనం నీటికొరతను ఎదుర్కొంటున్నాము. వేసవిలో నీటి సమస్య కారణంగా సరిపడా నీటిని సరైన సమయానికి సరఫరా చేయలేకపోతున్నాము. ఈ సమస్యను అధిగమించాలంటే మన ముందు రెండుదారులు ఉన్నాయి.

1. భూగర్భ జలాలను
2. భూ ఉపరితల జలాలను పెంపొందించుకోవడం

పై రెండింటికి మూలాధారం వర్షపు నీరు కనుక వర్షపు నీటిని ఒడిసి పట్టుకొని పై రెండింటిని పెంపొందించుకోవాలి. అందుకుగాను మనం క్రింది చర్యలు చేపట్టాలి.

- ఇండ్లలో కమ్యూనిటీ భవనాలలో పైకప్పు వర్షపు నీటిని భూమిలోనికి మళ్ళించేందుకు సోక్‌పిట్‌లు, లీచ్‌పిట్‌లు ఏర్పాటు లేదా నీటి నిల్వ ట్యాంక్‌లను ఏర్పాటు చేయడం తప్పనిసరి చేయాలి.
- వృధా నీరు ఎక్కడైతే ఉద్భవిస్తుందో అక్కడల్లా సోక్‌పిట్‌లు, లీచ్ పిట్‌లను కుటుంబస్థాయిలో/కమ్యూనిటీ స్థాయిలో ఏర్పాటు చేయడం.
- చేతిపంపుల/వీధి కుళాయిల దగ్గర వచ్చే వృధా నీటిని మళ్ళించేందుకు తగిన ఏర్పాట్లు చేయడం ఉదా : ఇంకుడు గుంత / లీచ్ గుంత, పెరడుకు మళ్ళించడం మొదలైనవి.
- ఓ.హెచ్.ఎస్.ఆర‌ను నిండినపుడు ఓవర్ ఫ్లో అయ్యే నీటిని సురక్షితంగా భూమిలోనికి పంపించేందుకు తగిన ఏర్పాటు చేయాలి. అంటే ఇంకుడు గుంత లాంటివి ఏర్పాటు చేయాలి.
- ఎక్కడపడితే అక్కడ బోర్ వెల్స్ వేయకుండా చూడడం (చట్టం ప్రకారం మాత్రమే బోర్ వెల్స్ వేసేలా చూడాలి)
- ఎండిపోయిన బోరు బావులు / చేద బావులను వాన నీటి మళ్లింపుకు వాడేందుకు చర్యలు చేపట్టడం
- నీటి ప్రవాహానికి అడ్డంగా రాక్ బండ్ / చెక్ డాం / కరకట్టలు ఏర్పాటు చెయ్యడం
- చెరువులు / కుంటలు / కాలువలు పూడిక తీత, చెరువు కట్టను బలోపేతం చేయించడం

- వ్యవసాయ భూములలో నీటి నిల్వ కుంటలు ఏర్పాటు చేయించడం (ఫారం పాండ్)
- ఖాళీ ప్రదేశాలలో విరివిగా మొక్కలు నాటించడం/పెంచడం వంటివి చేయాలి.
- లీడ్ ఛానల్స్‌ను మళ్ళించడం

## VIII. త్రాగునీటి సరఫరా విషయంగా బైలాల రూపకల్పన

ప్రతీ గ్రామపంచాయతీ త్రాగునీటి సరఫరా సరిగ్గా చేయాలంటే త్రాగునీటి సరఫరాకు సంబంధించిన నియమ నిబంధనలను రూపొందించుకోవాలి. ఈ నియమ నిబంధనల మేరకు గ్రామపంచాయతీ మరియు గ్రామ ప్రజలు నడుచుకోవలసి ఉంటుంది. ఇలా రూపొందించుకునే నియమ నింబంధనలను పాటించని పక్షంలో తీసుకునే చర్యలను కూడా ఇందులో పొందుపరచుకోవాలి. బైలాల రూపకల్పనలో సాధారణంగా ఏయే అంశాలు పొందుపరచుకోవాలో మనం చూద్దాం :

1 ఇంటి ఉపయోగమునకు తప్ప యింక దేనికి కూడా పబ్లిక్ కుళాయిల నుండి నీరు తీసుకుపోరాదు.
2. పబ్లిక్ కుళాయి దగ్గర ఎవ్వరూ స్నానములు చేయుట, బట్టలు ఉతుకుట, అంట్లు తోముట, పశువులను కడుగుట మరియు బండ్లు వగైరాలు కడుగుట మొదలగు మురికి పనులు చేయరాదు.
3. పబ్లిక్ కుళాయిల నుండి సాధారణముగా వచ్చు నీటిధారను నిలిపివేయుట గాని, కుళాయి సామానులు తీసివేయుట గాని చేయరాదు.
4. సర్వీసు కనక్షను నుండి గాని, వాటరు మెయిను నుండి గాని, ఎవ్వరును చేతిపంపుల మూలముగా గాని ఎలక్ట్రిక్ మోటారుల వలన గాని సప్లయి జరుగు ప్రవాహమునకు ఆటంకము కలిగించరాదు.
5. పబ్లిక్ కుళాయి నుండి సాధారణముగా వచ్చు నీటిని తమ ఇండ్ల లోనికి, తోటలోనికి గొట్టముల ద్వారా పట్టుకొనుట ద్వారా ఆటంకము కలిగించరాదు.
6. గ్రామపంచాయతీచే మంజూరు చేయబడిన సర్వీసు కనెక్షను గల ప్రతి గృహ యజమాని తమ స్వంత ఖర్చులపై ఆ సర్వీసు కనెక్షను క్రమముగా రక్షించుకొనవలెను.
7. ఒక ఇంటికి గల సర్వీసు కనెక్షను నుండి మరియొక యింటికి కుళాయి వేయరాదు.
8. కుళాయిని తనిఖీ చేయుటకు వచ్చిన వారికి కన్పించే వీలైన ప్రదేశములలో ఏర్పాటు చేయవలెను.
9. పంచాయతీ అధికారులకు ప్రైవేటు టాపులు తనిఖీ చేయుటకు అన్ని వేళలా అధికారము గలదు.
10. ఒక వ్యక్తి పేరుతో ఒక ప్రత్యేక ఇంటికి మంజూరైన సర్వీసు కనెక్షనును ఆ వ్యక్తి పేరుతోనే ఉన్నప్పటికిని మరియొక ఇంటికి మార్పు చేయరాదు.
11. సర్వీసు కనెక్షను కావలసినవారు పంచాయతీ నిర్ణయించిన డిపాజిట్‌తో రూ. ............... లతో పాటు టాప్ కనెక్షనుకు అయ్యే ఖర్చులను కూడా చెల్లించవలెను.
12. మంచినీటి సప్లయి పంపుల రేటు పద్ధతి ప్రకారము జరుగవలెను. కానీ గ్రామపంచాయతీ కార్యనిర్వహక ఆధారిటీ / పంచాయతీ కార్యదర్శి గానీ ఆ పద్ధతి ప్రకారము యివ్వబడు నీరు ఇంటి పనులకు గాక యితర పనులకు వాడబడునని గానీ లేదా దుర్వినియోగమగునని గానీ తలచినచో యింటి కనెక్షను తీసివేయవచ్చును. అందులకు అగు ఖర్చు యింటి యజమాని వద్ద నుండి రాబట్టుకొనబడును.
13. యింటి యజమాని గానీ నివాసముందు వారికి గానీ డిమాండు నోటీసు యిచ్చిన తరువాత 15 దినములలో నీటిపన్ను కట్టకపోయినచో కార్యనిర్వహక అధారిటీ/పంచాయతీ కార్యదర్శి నోటీసు లేకుండానే కనక్షను తీసివేయవచ్చును. దానివలన వచ్చు కష్టనష్టములకు పంచాయతీగాని, కార్యనిర్వహఖ అధారిటీ/ పంచాయతీ కార్యదర్శి వారు గానీ బాధ్యత వహించరు.

14. ప్రతీ సర్వీసు కనెక్షను 1/2 పైపు విషయములో మాత్రం మెయినులో బెజ్జము 3/8 వుండవలెను. సర్వీసు కనక్షను పంపురేటు పద్ధతిలో యిచ్చినప్పుడు లేదా పబ్లిక్ కుళాయిలకు కనీస అవసరాలు గల గంటలలో నిముషానికి ఒక గాలను నీరు వచ్చేటట్లుగా క్రమబద్ధము చేయాలి. అన్ని పంపులు 1/2 దారకు మించరాదు. కట్టివేయడానికి వీలైన విధముగా ఉండాలి.

15. ప్రైవేటు టాపు కనెక్షనుకు నెల 1కి రూ. 50/–లు, పబ్లిక్ టాప్‌కు రూ.10/–లు (సదరు టాప్‌ను వాడుకొంటున్న కుటుంబాల నుండి) చొప్పున నీటి పన్ను వసూలు చేయబడును. ప్రతి సంవత్సరమునకు ఒకసారి వసూలు చేయబడును. లేటు అయినచో రోజు 1కి రూ.10/– అపరాధరుసుము వసూలు చేయబడును.

16. వ్యాపారపరమైన వినియోగదారులకు కుళాయి మంజూరు చేయుటకు గాను నివాస గృహములకు ఇచ్చు రేటు కన్నా రెట్టింపు రేటు వసూలు చేయబడవలెను.

17. ఇండ్లపన్నుపై 20 శాతము మొత్తమును నీటిపన్నుగా వసూలు చేయబడును.

18. త్రాగునీటి సరఫరా పథకం టాంకు పరిమాణం, కనెక్షన్ల సంఖ్య, రోజుకు ఎన్ని సార్లు టాంకును నింపునది అను అంశాల ఆధారంగా తదుపరి కనెక్షన్లను మంజూరు చేయవలెను.

19. గ్రామపంచాయతీ నిర్ణయం మేరకు ప్రవైటు టాప్ కనెక్షన్లకు మీటర్లు బిగించి, నీటి వాడకం మేరకు బిల్లులు వసూలు చేయవచ్చును.

గ్రామపంచాయతీ నిర్దేశించిన సైజుకు మించిన సైజు గల పైపు కనెక్షన్లు తీసుకొన్న ప్రస్తుత ఆసాములందరి టాప్ కనెక్షన్లను క్రమబద్ధీకరించుటకు గ్రామపంచాయతీ విధి విధానాలను నిర్ణయించుకొనవలెను.

20. నీటి సరఫరా జరుగు సమయములో మోటారులు వేయుట ద్వారా నీటిని అక్రమముగా వినియోగించునట్లు పంచాయతీ దృష్టికి వచ్చిన యెడల అట్టి మోటారులను స్వాధీనపర్చుకొని జరిమానాతో పాటు క్రిమినల్ చర్యలు తీసుకొనబడును.

21. ప్రజాప్రయోజనములకు భంగము వాటిల్లునప్పుడు సదరు పంచాయతీ తీర్మానమును మార్పు చేసి బైలాలును జిల్లా పంచాయతీ అధికారి వారి పూర్వానుమతితో తిరిగి సవరించుటకు అధికారము కలదు.

22. గ్రామములో వాటరు ప్లాంట్లు నిర్మించుకొనువారు ఆర్.డబ్ల్యు.ఎస్.శాఖ వారిని సంప్రదించి నీటి సామర్థ్యపు అవకాశమును బట్టి ప్లాంట్లను నిర్మించుకొనవలెను.

23. పిట్ టాపులుగా పరిగణించబడు మంచినీటి కుళాయిలను తొలగించుటకు గ్రామపంచాయతీకి అధికారం కలదు.

24. త్రాగునీటివనరులను కలుషితం చేసేవిధంగా ఏ గృహయజమాని అయినను ఎట్టి కట్టడములను నిర్మించినను చట్టరీత్యా శిక్షించడమే కాకుండా ప్రైవేటు టాప్ కనెక్షన్ తొలగించబడును.

25. అక్రమంగా కుళాయి కనెక్షను తీసుకొన్న అసామీ గ్రామపంచాయతీ నిర్ణయించిన డిపాజిట్ మరియు 3 సం॥ల కుళాయి ఫీజు, అపరాధ రుసుము చెల్లించుటకు అంగీకరించినచో గ్రామపంచాయతీ ఆమోదమునకు లోబడి క్రమబద్ధీకరించబడును.

26. పై నిబంధనలకు వ్యతిరేకించి నడుచుకొన్నవారికి ఈ క్రింది విధముగా శిక్ష విధించబడును.

(ఎ) సర్వీసు కనక్షను తీసివేయవచ్చును.

(బి) రూ. ............. జరిమానా విధించవచ్చును. లేదా మొదటి నేరమునకు శిక్ష విధించిన తరువాత కూడా వ్యతిరేకించినచో రోజుకు రూ...........లు జరిమానా వేయవచ్చును.

(సి) అంతేకాకుండా మితిమీరిన సంధర్భాలలో భవన నిర్మాణ అనుమతి కూడా రద్దు చేయబడును.

27. బైలాలను ఉల్లంఘించినపుడు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టములోని 271 విభాగములో చూపబడిన షెడ్యూలులోని రేట్లకు లోబడి జరిమానాలు విధించబడును.

# IX. ఘన వ్యర్థాల నుండి సంపద సృష్టి కేంద్రాల (SWPC) ఏర్పాటు మరియు బహిరంగ మల విసర్జిత రహిత గ్రామాల ఆవిర్భావం

ఘన వ్యర్థాల నుండి సంపద సృష్టి తయారీ కేంద్రాలను మనం ఇప్పటికే పైలట్ బేస్‌లో ఏర్పాటు చేసుకున్నాం. ఇంకా ఏర్పాటు చేసుకుంటున్నామన్న విషయం మనందరికీ తెలిసిందే. మన ఆంధ్రప్రదేశ్ లోని అన్ని గ్రామపంచాయతీలలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేసుకొని పంచాయతీలను పరిశుభ్రంగా మార్చడమే కాకుండా, చెత్త నుండి సంపదను కూడా సృష్టించుకోవడంలో ముందుకు సాగుదాము. ఈ విధంగా ఆర్థికంగా పరిపుష్టి పొందుదాం.

## బహిరంగ మల విసర్జిత రహిత గ్రామాల ఆవిర్భావం

బహిరంగ మల విసర్జన పరిసరాలను అపరిశుభ్రపరచడమే కాదు, నీటి వనరులను / త్రాగునీటిని కూడా కలుషితం చేస్తుందనేది మనందరికీ తెలిసిన విషయమే. ఈ విషయంగా మరుగుదొడ్ల నిర్మాణానికి, వాటి వాడకానికి మన వంతు ప్రయత్నాలు మనం చేస్తూనే ఉన్నాం. ఈ విషయంలో మనం అద్భుత ఫలితాలు సాధించాలంటే ఒక వినూత్న ప్రణాళికతో ముందుకు సాగాలి. అందుకై మనం కంకణబద్ధులమౌ ఉండాలి.

- అందుకై ముందుగా ప్రజా ప్రతినిధులపైన మనం అంటే సర్పంచ్, ఎం.పి.టి.సిలు, వార్డుసభ్యులు వారి వారి గృహాలలో ఇప్పటికి మరుగుదొడ్లు లేనట్లయితే వెంటనే వాటిని ఏర్పాటు చేసుకోవడము, ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి వాడడం చేయాలి.
- గ్రామంలో ఎన్ని గృహాలలో మరుగుదొడ్లు లేవో వాటన్నింటికి మరుగుదొడ్ల నిర్మాణంకు కావలసిన ఏర్పాటు చేయాలి.
- మరుగుదొడ్ల నిర్మాణం, వాడకంకై వార్డుసభ్యులకు వారి వారి వార్డుల బాధ్యతలు అప్పగించాలి. మరుగుదొడ్ల నిర్మాణం, వాడకంపై అవగాహన కల్పించే బాధ్యతలను స్వయం సహాయక సంఘాలకు, ANM / AWW ఆశా కార్యకర్తలకు అప్పగించాలి. ఈ విషయంగా

√ నూరు శాతం ఫలితాలను సాధించిన వార్డుసభ్యులకు ప్రశంసాపత్రంతో పాటు, బహుమతి ప్రధానం చేయడం

√ నూరు శాతం మరుగుదొడ్ల నిర్మాణం, వాడకం ఉన్న స్వయం సహాయక సంఘాలకు ప్రశంసాపత్రంతో పాటు, బహుమతి ప్రధానం చేయడం

√ నూరుశాతం మరుగుదొడ్ల వాడకం ఉన్న పాఠశాల లోని ప్రధానోపాధ్యాయుని గుర్తించి, వారిని సత్కరించడం చేయాలి.

√ నూరు శాతం మరుగుదొడ్ల వాడకమునకు కృషి చేసిన NGO లను, యూత్ లీడర్‌లను గుర్తించాలి.

# X. గ్రామపంచాయతీలో త్రాగునీరు మరియు పారిశుధ్య సదుపాయాల కల్పనకై

## కార్యాచరణ ప్రణాళిక (Action Plan)

త్రాగునీరు మరియు పారిశుధ్య సదుపాయాల కల్పనకై కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొనేందుకు ముందుగా ప్రతీ గ్రామ పంచాయతీ తప్పనిసరిగా వారి వారి గ్రామాలలో / వార్డులలో సమగ్ర సర్వే నిర్వహించుకోవాలి. సర్వే ప్రోఫార్మాను అందు నిమిత్తమై పొందుపరచడమైనది.

గ్రామ పంచాయతీలో త్రాగునీరు మరియు పారిశుధ్య సదుపాయాలపై సమగ్ర సర్వే ప్రోఫార్మా

**(GP Survey on Drinking Water & Sanitation)**

గ్రామపంచాయతీ పేరు :

మొత్తం కుటుంబాల సంఖ్య :

మొత్తం జనాభా :

| సెక్షన్ A –వ్యక్తిగత కుళాయిలు | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| వ. సంఖ్య | కుటుంబ యజమాని పేరు | ఇంటి కుళాయి | | ఇంటి కుళాయి ఉంటే | | పిట్ టాప్ ఉందా | ఆన్ / ఆఫ్ ఉందా | ఇంటి కుళాయి లేకుంటే పైప్ లైన్ అవసరం (మీటర్లలో) |
| | | ఉంది | లేదు | స్టాండ్ పోస్ట్ & ప్లాట్ ఫాం ఉంది / లేదు | ఇంకుడు గుంత ఉంది / లేదు | | | |
| | | | | | | | | |
| | | | | | | | | |
| | | | | | | | | |
| | | | | | | | | |
| | | | | | | | | |
| | | | | | | | | |

| సెక్షన్ B – వీధి కుళాయిలు | | | | సెక్షన్ C –చేతి పంపులు | | |
|---|---|---|---|---|---|---|
| వీధి / గ్రామం / వార్డు | వీధి కుళాయిల సంఖ్య | స్టాండ్ పోస్ట్ & ప్లాట్ ఫాంలు నిర్మాణం కావలసినవి | ఇంకుడు గుంతలు కావలసినవి | చేతి పంపుల సంఖ్య | స్టాండ్ పోస్ట్ & ప్లాట్ ఫాం లు నిర్మాణం కావలసినవి | ఇంకుడు గుంతలు కావలసినవి |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |

| సెక్షన్ D – మోటారు బోరు బావులు | | | సెక్షన్ E - OHSR | | | | |
|---|---|---|---|---|---|---|---|
| సంఖ్య | OHSR ల సంఖ్య | పెయింటింగ్ అవసరమున్నవి | నిచ్చెన పునర్నిర్మాణం / మరమ్మత్తులు అవసరమున్నవి | ఫెన్సింగ్ కావలసినవి | ముళ్ళ పొదలు తొలగించవలసినవి | సైట్ లెవెల్ అవసరమున్నవి | ఓవర్ ఫ్లో నీరుకై ఇంకుడు గుంతలు కావలసినవి |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |

| సెక్షన్ F – వృధా / వాననీటి సంరక్షణ నిర్మాణాల అవసరాలు | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| చెరువులు | | ఫారం పాండ్‌లు | చెక్ డాంలు | లీడ్ కాలువలు | పై కప్పు వాననీటి నిర్మాణాలు | | ఇతరాలు |
| పూడికతీత | కట్ట భలోపేతం | | | | ప్రభుత్వ భవనాలు | కమ్యూనిటీ భవనాలు | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |

సమగ్ర సర్వే ద్వారా తెలుసుకొన్న ప్రాథమిక సమాచారం ఆధారంగా మనం క్రింది అంశాలతో మన గ్రామ పంచాయతీకి సంబంధించి ఒక చక్కటి కార్యచరణ ప్రణాళికను రూపొందించుకోవాలి. ఈ కార్యాచరణ ప్రణాళికలో క్రింది అంశాలు పొందుపరచుకోవాలి.

| వ. సంఖ్య | మౌలిక సౌకర్యం / సదుపాయం | అంచనా వ్యయం రూపాయలలో | నిధుల లభ్యతకు గల అవకాశాలు | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1. | OHSR<br>• పెయింటింగ్<br>• నిచ్చెన<br>• పొదలు / ముళ్ళ పొదలు<br>• తొలగింపు<br>• నేల సరిచేయడం (Site leveling)<br>• ఫెన్సింగ్ (కంచె) | | | |
| 2. | a) ఇంటింటికి కుళాయిలు | | | |
| | b) ఇంటింటికి కుళాయిల నిమిత్తం అవసరమైన పైప్ లైన్ విస్తరణ మీటర్లలో (35% ఉపాది హామీ నిధులు, మిగతా నిధులు | | | |

| వ. సంఖ్య | మౌలిక సౌకర్యం / సదుపాయం | అంచనా వ్యయం రూపాయలలో | నిధుల లభ్యతకు గల అవకాశాలు | రిమార్కులు |
|---|---|---|---|---|
| | వ్యక్తిగత విరాళాలు, డిపాజిట్‌ల ద్వారా సమకూర్చుకోవాలి | | | |
| 3. | వీధి కుళాయిలకు స్టాండ్ పోస్టు, ప్లాట్ ఫాం మరియు ఇంకుడు గుంతలు | | | |
| 4. | ఇంటి కుళాయిలకు స్టాండ్ పోస్ట్, ప్లాట్ ఫాం మరియు ఇంకుడు గుంతలు | | | |
| 5. | చేతి పంపులు / బోర్ వెల్స్ వద్ద ప్లాట్ ఫాం మరియు ఇంకుడు గుంతలు | | | |
| 6. | కచ్చా కాలువలు (డ్రైన్‌లు) | | | |
| 7. | రీచార్జ్ స్ట్రక్చర్స్<br>1) వర్షపు నీటి నిల్వ గుంటలు<br>2) ఫారం పాండ్‌లు<br>3) చెరువలలో పూడికతీత<br>4) చెరువు కట్ట బలోపేతం<br>5) చెక్ డాం లు<br>6) లీడ్ ఛానల్స్ మళ్ళింపు<br>7) ప్రభుత్వ భవానాల పై కప్పు నుండి జారే వర్షపు నీటికై ఇంకుడు గుంతలు<br>8) కమ్యూనిటీ భవనాల పై కప్పు నుండి జారే వర్షపు నీటికై ఇంకుడు గుంతలు<br>9) ఇతరాలు | | | |

గమనిక : గ్రామపంచాయతీకి ఉన్న నిధుల లభ్యతను అంచనా వేసేటప్పుడు

1 ప్రాధమికంగా ఉపాధి హామీ పథకం నిధులు లభ్యమౌతాయి. కనుక పైన పేర్కొన్న ప్రతి పనికి ఉపాధి హామీ పథకం నిధుల నుండి అందుబాటులో ఉన్న నిధులను కేటాయించుకోవాలి.

2 తదుపరి గ్రామపంచాయతీ ప్రత్యేక పనుల నిమిత్తం ప్రజల నుండి వసూలు చేసిన నిధుల నుండి కేటాయించుకోవాలి. ఉదా : త్రాగునీటి వినియోగ రుసుం (హౌస్ టాక్స్ పై water cess 20% వరకు), కుళాయి రుసుము, డ్రైనేజ్ రుసుము మొదలగునవి)

3. ఆ తదుపరి 14వ ఆర్థికసంఘం నిధులను నిబంధనల మేరకు కేటాయించుకోవాలి.

4. ఆ తర్వాత గ్రామపంచాయతీకి ఈ ఆర్థిక సంవత్సరానికి అందుబాటులో ఉన్న సాధారణ నిధుల నుండి నిబంధనల మేరకు త్రాగునీటికి 15% పారిశుధ్యానికి 15% నుండి కేటాయించుకోవాలి.

5. ప్రజా విరాళాలు, కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి (CSR) ఇతరాలు సమీకరించుకోవాలి.

## త్రాగునీరు మరియు పారిశుద్ధ్యం విషయంగా కార్యాచరణ ప్రణాళిక (Action Plan) అమలుకు టైం లైన్

మనం తయారు చేసుకున్న కార్యాచరణ ప్రణాళికను అమలుచేసేందుకు ఒక నిర్దిష్టమైన కాలపరిమితిని మనకు మనమే రూపొందించుకోవాలి. ఉదాహరణకు ఏ పనికి ఎంత సమయం అవసరమో చూద్దాం.

| వ.నెం. | పనిపేరు | శిక్షణ తరువాత పనులు పూర్తి చేయవలసిన సమయం |
|---|---|---|
| 1. | గ్రామపంచాయతీలలో త్రాగునీరు మరియు పారిశుద్ధ్య సదుపాయాలపై సర్వే | మొదటి వారం |
| 2. | కార్యాచరణ ప్రణాళిక తయారీ | రెండవ వారం |
| 3. | గ్రామపంచాయతీలలో త్రాగునీరు మరియు పారిశుద్ధ్య సదుపాయాల కల్పనకై అంచనాల రూపకల్పన ఆమోదం మరియు ఎన్.ఆర్.ఇ.జి.ఎస్‌లో షెల్ఫ్ ఆఫ్ వర్క్స్ ఎంట్రీ | మూడవ మరియు నాల్గొవ వారం |
| 4. | పనుల ప్రారంభం | నాల్గవ మరియు ఐదవ వారం |
| 5. | పనుల పూర్తి<br>• స్టాండ్ పోస్ట్ & ప్లాట్ ఫాంలు<br>• ఇంకుడు గుంతలు<br>• ప్రభుత్వ భవనాలు, కమ్యూనిటీ బిల్డింగ్స్ ఇతరాల వద్ద నీటి రీచార్జి పిట్‌ల నిర్మాణం<br>• వాన నీటి సంరక్షణా నిర్మాణాలు | <br>ఒక నెల<br>ఒక నెల<br>ఒక నెల<br>ఒక సంవత్సరం నుండి మూడు సంవత్సరాలు (ఫేజ్‌ల వారీ) |

పై విధంగా కార్యాచరణ ప్రణాళికను అమలుచేద్దాం. దాంతో మనం గ్రామపంచాయతీ త్రాగునీటి సరఫరాను సమర్ధవంతంగా నిర్వహించడంతో పాటు, మురుగు నీటి నిర్వహణను సాధించగలుగుతుంది అనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. అందుకే మన కర్తవ్యాన్ని నూటికి నూరు శాతం త్రికరణశుద్ధితో నెరవేర్చుదాము.